# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

గురువారం 24 జూలై 2025 పేజీలు 8


## తెలంగాణలో పలు జిల్లాలకు అత్యంత భారీ వర్ష హెచ్చరిక



హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణలో పలు జిల్లాలకు వాతావరణ శాఖ అత్యంత భారీ వర్ష హెచ్చరిక చేసింది. ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, కొమురం భీం, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. 20 సెంటీమీటర్లకు పైగా వర్షపాతం నమోదయ్యే వీలుందని పేర్కొంది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, మహబూబ్‌నగర్, వరంగల్, హనుమకొండ జిల్లాలకు అతి భారీ వర్ష సూచన చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ సూచించింది.



రాజీవ్ స్వగృహ సముదాయంలో ఎండి.వి.పి.గౌతమ్ ఐఏఎస్..

# నిర్ణీత ధరకే..!
# రాజీవ్ స్వగృహ ప్లాట్‌లు

టిజిహెచ్‌బి కార్యదర్శి, రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ఎం.డి. వి.పి.గౌతమ్ ఐఏఎస్..

- మేడ్చల్ జిల్లా పోచారం,బండ్లగూడా, నాగోలు రాజీవ్‌స్వగృహ ఇండ్లు సందర్శించిన గౌతమ్.
- మార్కెట్ ధరకంటే తక్కువకే..! అందరికీ అందుబాటులో ఫ్లాట్‌ల విక్రయాలు..
- రూ.13-16 లక్షలకే సింగిల్ బెడ్‌రూమ్,రూ. 19-22 లక్షలకి డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్‌లు.
- ఫ్లాట్ విస్తీర్ణాన్ని బట్టి ఎంత ఉంటే అంతమేరకే ధరలు నిర్ధారించాం..
- అందుబాటులో సింగిల్ బెడ్‌రూమ్ ఫ్లాట్‌లు 255..డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్లు 340 సిద్ధం.
- ఒకే దరఖాస్తుతో, కొనుగోలు దారులకి నచ్చిన ఫ్లాట్లను ఎంపిక చేసుకునే అవకాశం ఉంది..
- మీడియా సమావేశంలో టిజిహెచ్‌బి రాజీవ్ స్వగృహ మేనేజింగ్ డైరెక్టర్ విపి.గౌతమ్..

-2లో



మీడియా సమావేశంలో టిజిహెచ్‌బి ఎండి.వి.పి.గౌతమ్..

## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్.. ఉద్యోగి హరిబాబు అరెస్ట్..

డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇప్పిస్తానని ఆశచూపి రూ.84 లక్షలు వసూళ్లు..

- కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పి.వివేకానంద క్యాంపు కార్యాలయంలో కీలక ఉద్యోగి..
- జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేసిన రమేష్ అనే బాధితుడు..
- 83 మంది బాధితుల నుండి రూ. 84 లక్షలు వసూల్ చేసినట్లు ఫిర్యాదు..
- కేసునమోదు చేసుకుని హరిబాబును రిమాండ్‌కి తరలించిన జీడిమెట్ల పోలీసులు

-3లో




మీడియా సమావేశం అనంతరం హరిబాబును రిమాండ్‌కి తరలిస్తున్న పోలీసులు..

## తాలిపేరు ప్రాజెక్టుకు భారీగా వరద.. 15 గేట్లు ఎత్తి నీటి విడుదల



హైదరాబాద్ పెన్ పవర్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని తాలిపేరు మధ్యతరహా ప్రాజెక్టుకు బుధవారం భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో ప్రాజెక్టు 15 గేట్లు ఎత్తి 28వేల క్యూసెక్కుల వరద నీటిని దిగువ గోదావరికి విడుదల చేస్తున్నారు. ఎగువ ఛత్తీస్‌గఢ్‌తో పాటు తెలంగాణలో కురుస్తున్న వర్షాలకు భారీగా వరద పోటెత్తింది. తాలిపేరుతో పాటు చింత వాగు, పగిడి వాగు, రోటెంత వాగు, రాళ్ల వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తుండటంతో జలాశయానికి ఒక్కసారిగా వరద నీరు వచ్చి చేరింది.

-3లో



రాజీవ్ స్వగృహ సముదాయంలో ఎండి.వి.పి.గౌతమ్ ఐఏఎస్..

- మేడ్చల్ జిల్లా పోచారం,బండ్లగూడా, నాగోలు రాజీవ్‌స్వగృహ ఇండ్లు సందర్శించిన గౌతమ్.
- మార్కెట్ ధరకంటే తక్కువకే..! అందరికీ అందుబాటులో ప్లాట్‌ల విక్రయాలు..
- రూ.13-16 లక్షలకే సింగిల్ బెడ్‌రూమ్,రూ. 19-22 లక్షలకి డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్‌లు.
- ఫ్లాట్ విస్తీర్ణాన్ని బట్టి ఎంత ఉంటే అంతమేరకే ధరలు నిర్ధారించాం..
- అందుబాటులో సింగిల్ బెడ్‌రూమ్ ప్లాట్‌లు 255..డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్లు 340 సిద్ధం.
- ఒకే దరఖాస్తుతో, కొనుగోలు దారులకి నచ్చిన ఫ్లాట్లను ఎంపిక చేసుకునే అవకాశం ఉంది..
- మీడియా సమావేశంలో టిజిహెచ్‌బి రాజీవ్ స్వగృహ మేనేజింగ్ డైరెక్టర్ విపి.గౌతమ్..

మీడియా సమావేశంలో టిజిహెచ్‌బి ఎండి.వి.పి.గౌతమ్..

# నిర్ణీత ధరకే..! రాజీవ్ స్వగృహ ప్లాట్‌లు

**టిజిహెచ్‌బి కార్యదర్శి, రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ఎం.డి. వి.పి.గౌతమ్ ఐఏఎస్..**

రాజీవ్ స్వగృహ ప్లాట్‌ల లోపల పరిశీలిస్తున్న ఎండి.వి.పి.గౌతమ్ ఐఏఎస్..







మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 23: దిగువ మధ్యతరగతి, మధ్యతరగతి వర్గాలకు అందుబాటులో ఉండేందుకే, రాజీవ్ స్వగృహ ఫ్లాట్లను తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిందని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతమ్ ఐఏఎస్ మీడియా సమావేశంలో తెలిపారు.. ఇంతకు ముందు లెక్కన వేలం విధానం కాకుండా..!నిర్ణీత ధర నిర్ధారించి విక్రయిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వ గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి, రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతమ్ ఐఏఎస్ అన్నారు.. ఎలాంటి లాభాపేక్ష లేకుండా, మార్కెట్ ధరకంటే అతి తక్కువలో అందరికీ అందుబాటులో ఉండే ధరల్లోనే ఈ ఫ్లాట్లను కేటాయిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.. స్వగృహ కార్పొరేషన్ ఉన్నతాధితాధికారులు సి.భాస్కర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి, బుధవారం పోచారం, నాగోలు బండ్లగూడలోని రాజీవ్ స్వగృహ ఫ్లాట్ల సముదాయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పోచారం వద్ద మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడారు..

## మార్కెట్ ధరకంటే తక్కువకే రాజీవ్ స్వగృహ ఫ్లాట్‌లు..

రాజీవ్ స్వగృహ ప్లాట్‌ల విక్రయాలు, వేలం విధానం కాకుండా ప్రభుత్వం నిర్ణయించిన తక్కువ ధరకే, దరఖాస్తు దారుల అభీష్టం మేరకే ప్లాట్‌లను ఎంచుకునే సదుపాయం, అవకాశం ఉందని వి.పి.గౌతమ్ తెలిపారు..అల్మార్లాలు కబ్ బోర్డులు కూడా నిర్మితమై, కొనుగోలు దారులు స్వాధీన పరచుకోవడానికి సిద్ధంగా ఉన్నాయని అన్నారు.. ఈ ఫ్లాట్లను కొనుగోలు చేసేందుకు ప్రజలకు, ఇదో మంచి అవకాశమన్నారు..రూ.13 నుంచి 16 లక్షలకు సింగిల్ బెడ్‌రూమ్ ఫ్లాట్‌లు.. రూ. 19 నుండి 22 లక్షల్లో డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్లు బహిరంగ మార్కెట్‌లో ఎక్కడా ఇంత తక్కువ ధరకు లభించవని రాజీవ్ స్వగృహ ఎం.డి వి.పి.గౌతమ్ అన్నారు..

ఇవి మాత్రమే కాకుండా, పోచారం ప్రాంతంలోనే వివిధ ఉద్యోగ సంఘాలు, కోఆపరేటివ్ సొసైటీలు, ఇతరత్రా సంస్థలు ఏక మొత్తంగా కొనుగోలు చేసేలా రూఫ్ పూర్తయి.. గోడల వరకు నిర్మితమైన టవర్లను కూడా విక్రయిస్తున్నామన్నారు. వీటిని కొనుగోలు చేయడానికి సుమారుగా 20 గ్రూపుల వరకు ముందుకు వచ్చాయని చెప్పారు. స్థానికంగా టౌన్ షిప్ వరకు, ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించే అంశంపై అధికారులతో మాట్లాడతానని విలేఖరుల ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.. సకల సదుపాయాలతో నిర్మితమై సిద్ధంగా ఉన్న పోచారం రాజీవ్ స్వగృహ టౌన్ షిప్‌లో మార్కెట్ కంటే తక్కువకే అందుబాటులో ఉండే ధరలతో సొంతింటి కలను సాకారం చేసుకునేలా, తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తున్న సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు..

## వాస్తవ విస్తీర్ణానికి మాత్రమే ఖరీదు..

ఫ్లాట్ విస్తీర్ణం ఎంత ఉంటే అంతమేరకే ధరలు నిర్ధారించామని..! అదే ప్రైవేటు సంస్థలైతే అదనంగా మరో 20-30 శాతం విస్తీర్ణానికి ఖరీదు కడతారని వ్యత్యాసాన్ని తెలియజేశారు.. రాజీవ్ స్వగృహ లాభాపేక్షమైన సంస్థ కాదనీ, అందుకే వాస్తవ విస్తీర్ణంలోని కన్‌స్ట్రక్షన్ విస్తీర్ణాన్ని మాత్రమే పరిగణలోకి తీసుకుంటామని మేనేజింగ్ డైరక్టర్ వి.పి.గౌతమ్ వివరించారు.. పోచారం సద్భావనా టౌన్ షిప్‌లో ఇప్పటికే సుమారు వెయ్యికి పైగా కుటుంబాలు నివసిస్తున్నారని, సింగిల్ బెడ్‌రూమ్ 255 ఫ్లాట్లు, డబుల్ బెడ్‌రూమ్ 340 ఫ్లాట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.. గతంలో ఎవరికి ఏ ఫ్లాట్ కేటాయించాలనే దానిని లాటరీ ద్వారా నిర్ధారించేవారని..! కానీ ఈసారి ఒకే దరఖాస్తుతో, కొనుగోలు దారులు తమకు నచ్చిన ఫ్లాట్లను ఎంపిక చేసుకునే సదుపాయం కల్పించామని పేర్కొన్నారు.. అంతే కాకుండా ఈ ఫ్లాట్లను ప్రత్యేకంగా మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వర్గాలను దృష్టిలో ఉంచుకుని, నిర్మించినందున, వారి సౌలభ్యం కోసం, ప్రాజెక్టు టౌన్ షిప్‌లోనే , ఆసక్తి ఉన్న వారికి బ్యాంకు లోన్లు ఇచ్చేలా ఆయా బ్యాంకర్లతో సమన్వయం చేసుకుంటూ వారి కౌంటర్లను కూడా ఏర్పాటు చేస్తున్నామని ఎండి గౌతమ్ వివరించారు..



మీడియా సమావేశం అనంతరం హరిబాబును రిమాండ్‌కి తరలిస్తున్న పోలీసులు..




# ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్... ఉద్యోగి హరిబాబు అరెస్ట్

- కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పి.వివేకానంద క్యాంపు కార్యాలయంలో కీలక ఉద్యోగి..
- జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేసిన రమేష్ అనే బాధితుడు..
- 83 మంది బాధితుల నుండి రూ. 84 లక్షలు వసూల్ చేసినట్లు ఫిర్యాదు..
- కేసునమోదు చేసుకుని హరిబాబును రిమాండ్‌కి తరలించిన జీడిమెట్ల పోలీసులు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇప్పిస్తానని ఆశచూపి రూ.84 లక్షలు వసూళ్లు..

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కొందరికే (రాజకీయ నేతలు- అధికార యంత్రాంగం) మాత్రమే లబ్ది చేకూరే విధంగా సిస్టమ్‌ని సిద్ధం చేసుకున్నారని ఇలాంటి ఘటనలు తేటతెల్లం చేస్తోంది.. తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్ మహానగరంలోని శివారు ప్రాంతాల్లోని రియల్ ఎస్టేట్ భూములకు రెక్కలు రావడంతో..! ప్రభుత్వ భూముల కబ్జాలు, చెరువులు, కుంటలు, కట్టుకాలువల ఆక్రమణలు విపరీతంగా పెరిగాయి..! సీఎంవో సిఫార్సులని ఒకరు..! ఎమ్మెల్యే, ఎంపి, మంత్రుల సిఫార్సులతో పాటు..! అధికార పార్టీ గల్లీనాయకుల రికమండేషన్ సైతం అధికారులు సహకరించడం, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నిత్యం చూస్తున్నాం.. సిఫార్సులు చేయాలంటే, ప్రజాప్రతినిధులు, అధికారులు కీలకంగా మారారని వార్తా పత్రికల్లో నిత్యం శీర్షికలు వస్తున్నది పాఠకులకు తెలిసిందే..! కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అనుచరుడు, క్యాంపు కార్యాలయంలో ఉద్యోగిగా ఉంటూ..! పేదల వద్ద లక్షలు వసూళ్ళకి పాల్పడి, భారీ స్కామ్‌కి తెరలేపిన ఘటనలో పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించిన ఘటన జీడిమెట్ల పియస్ పరిధిలో చోటుచేసుకుంది..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 23:

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ క్యాంపు కార్యాలయంలో పనిచేసిన హరిబాబు అరెస్ట్ నియోజకవర్గంలో హాట్ టాపిక్‌గా మారింది.. ఎమ్మెల్యేకు ప్రధాన అనుచరుడిగానూ, క్యాంపు కార్యాలయంలో ఉద్యోగిగా ఉంటూ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇప్పిస్తానని చెప్పి, పేదల నుంచి లక్షల రూపాయలు హరిబాబు వసూలు చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు.. జీడిమెట్ల పోలీసులకు రమేష్ అనే బాధితుడి ఫిర్యాదు మేరకు బోడిమి శెట్టి హరిబాబుపై కేసు నమోదు చేసిన జీడిమెట్ల పోలీసులు బుధవారం రిమాండ్‌కి తరలించారు.. ఈ స్కాములో 83 మంది బాధితులు ఉన్నట్లు ,వారి నుండి రూ.84 లక్షల వరకు వసూలు చేసినట్లుగా, పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో బాధితులు తెలిపారని సమాచారం.. హరిబాబును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని, ఇదే డబుల్ బెడ్ రూముల స్కాములో మరో వ్యక్తి గడ్డం శ్రీధర్ ముదిరాజ్‌పై కేసు నమోదు చేసినట్లు జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి వివరాలు వెల్లడించారు..

10 సంవత్సరాలుగా ఎమ్మెల్యే వెంటే ఉంచుకొని, అనుమానంతో ఉద్యోగం తీయించి, ఆపైన కేసు పెట్టించాడని.. ఎమ్మెల్యేను నమ్ముకున్న వాళ్లు బలి అయ్యారని పలువురు ఆరోపణలతో వాట్సప్ గ్రూపుల్లోనూ ఈ మెస్సేజ్ చక్కెర్లు కొడుతుంది.. అనుచరుడే లక్షల కుంభకోణానికి పాల్పడితే ఎమ్మెల్యే ఏమేరకు స్కామ్ చేశారో..! ఈ విషయంపై విచారణ జరిపుంచాలని నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది.. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విచారణకు ఆదేశించాలని స్థానికులు కోరుతున్నారు..

---

## తాలిపేరు ప్రాజెక్టుకు భారీగా వరద..

# 15 గేట్లు ఎత్తి నీటి విడుదల

- మొదటి పేజి తరువాయి

తాలిపేరు ప్రాజెక్టు నుంచి వరద పరవళ్లు తొక్కుతూ ఉండటంతో దిగువ తేగడ వద్ద లో లెవల్ చప్టా నీటమునిగింది. వరద పరిస్థితిని ఏఈ సంపత్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఈతవాగు వరద రోడ్డుపైకి చేరడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మరోవైపు రామచంద్రాపురం, బత్తినపల్లి, బట్టి గూడెం తదితర గ్రామాల్లో వాగులు పొంగుతున్నాయి.

# దత్తాత్రేయకు ఉప రాష్ట్రపతి పదవి ఇవ్వాలి: సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్

హైదరాబాద్ పెన్ పవర్:జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉప రాష్ట్రపతి పదవిపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం (జూలై 23) ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దత్తాత్రేయకు ఉప రాష్ట్రపతి పదవి ఇవ్వాలని బీజేపీని డిమాండ్ చేశారు. దత్తాత్రేయకు ఉప రాష్ట్రపతి పదవి ఇస్తేనే బీసీలకు న్యాయం జరుగుతుందని.. అలాగే తెలగు వారికి సరైన గౌరవం దక్కుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. తాను ఈ మాటలు ఇండియా కూటమి తరుపున కాదని.. తెలంగాణ ప్రజల తరుపున మాట్లాడుతున్నానని స్పష్టం చేశారు. ఎన్డీఏ కూటమి దత్తాత్రేయను ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటిస్తే.. ఆయనకు మద్దతు ఇచ్చేలా ఇండియా కూటమితో నేను మాట్లాడుతానని సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్?ఖడ్ రాజీనామా
చేసిన విషయం తెలిసిందే. అనారోగ్య కారణాలతో దేశ రెండో అత్యున్నత రాజ్యాంగం పదవి నుంచి ఆయన వైదొలిగారు. జగదీప్ ధన్?ఖడ్ రాజీనామాకు రాష్ట్రప్రతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలపడంతో ఉప రాష్ట్రపతి కుర్చీ ఖాళీ అయ్యింది. ఈ క్రమంలోనే కేంద్ర ఎన్నికల సంఘం ఉప రాష్ట్రపతి ఎన్నిక నిర్వహణకు కసరత్తు మొదలు పెట్టింది. ఉప రాష్ట్రపతి రేసులో ఆశావహులు చాలా మందే ఉన్నారు. బీహార్ సీఎం నితీష్ కుమార్, ప్రస్తుత రాజ్య సభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నాయక్, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ ఎల్జీ సక్సేనా, జమ్ము కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా తదితరుల పేర్లు ఉపరాష్ట్రపతి రేసులో ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఉప రాష్ట్రపతి రేసులోకి తెలంగాణకు చెందిన సీనియర్ పొలిటిషియన్ దత్తాత్రేయ పేరు తీసుకురావడం చర్చనీయాంశంగా మారింది. దత్తాత్రేయ బీజేపీ మాజీ సీనియర్ నాయకులు. ఆయన బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేగా పని చేశారు. మొన్నటి వరకు హర్యానా గవర్నర్?గా పని చేశారు. పదవి కాలం ముగిడయంతో ప్రస్తుతం దత్తన్న ఖాళీగానే ఉన్నారు. మరీ సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేసినట్లుగా దత్తాత్రేయ పేరును ఉప రాష్ట్రపతి పదవి కోసం ఎన్డీఏ పరిగణలోకి తీసుకుంటుందా లేదా చూడాలి.

# యాదగిరిగుట్ట 41 రోజుల ఆదాయం ఎంతంటే? 12 దేశాల కరెన్సీలు సమర్పించిన భక్తులు

- నగదు, కానుకలను లెక్కించిన ఆలయ సిబ్బంది
- రూ. 2,45,48,023 నగదు సమకూరినట్లు వెల్లడించిన ఈవో
- స్వామి వారికి బంగారం, వెండి సమర్పించిన భక్తులు



**హైదరాబాద్ పెన్ పవర్:** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో హుండీ ఆదాయాన్ని లెక్కించారు. గత 41 రోజులుగా భక్తులు సమర్పించిన నగదు, నగల కానుకలను బుధవారం ఆలయ సిబ్బంది లెక్కించారు. రూ. 2,45,48,023 నగదు సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వెంకట్రావు వెల్లడించారు. దీంతో పాటు 38 గ్రాముల బంగారం, 2,800 గ్రాముల వెండి, వివిధ దేశాల కరెన్సీలు హుండీ ఆదాయం ద్వారా సమకూరినట్లు తెలిపారు. విదేశీ కరెన్సీ విషయానికి వస్తే అమెరికా 1036 డాలర్లు, ఆస్ట్రేలియా 5 డాలర్లు, ఇంగ్లండ్ 45 పౌండ్లు, సౌదీ అరేబియా 5 రియాల్, సింగపూర్ 10 డాలర్లు, మలేసియా 23 రింగిట్స్, కెనడా 20 డాలర్లు, ఒమన్ 500 బైస, అరబ్ ఎమిరేట్స్ 70 ధీరమ్స్‌తో సహా 12 దేశాల కరెన్సీలు లక్ష్మీనరసింహస్వామి వారికి సమర్పించారు.

# ఏపీలో ఇద్దరు జైలు అధికారులపై వేటు




**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో ఇద్దరు జైలు అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది. డిప్యూటీ సూపరింటిండెంట్ రమేశ్, జైలర్ రఫీ అనే ఇద్దరు జైలు అధికారులను సస్పెండ్ చేస్తూ జైళ్ల శాఖ డీజీ ఉత్తర్వులు జారీ చేశారు. జైలర్ రఫీ ఇటీవలే కడప నుంచి అనంతపురం జైలుకు బదిలీ అయ్యారు. అయితే, ఓ ఎర్రచందనం స్మగ్లర్ కు సెల్ ఫోన్లు ఇచ్చారని ఈ ఇద్దరు అధికారులపై ఆరోపణలు వచ్చాయి. ఇవే ఆరోపణలతో నిన్న ఐదుగురిని సస్పెండ్ చేశారు. కోస్తాంధ్ర జైళ్ల శాఖ డీఐజీ నివేదిక ఆధారంగా జైళ్ల శాఖ డీజీ ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలో స్మగ్లర్ జాకీర్ నుంచి జైలు అధికారులు 8 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కడప రిమ్స్ పోలీసులకు ఫిర్యాదు చేసి 3 ఫోన్లు అప్పగించారు. కాగా, ఈ వ్యవహారంలో కడప జైలులో డీఐజీ రవికిరణ్ విచారణ కొనసాగుతోంది.

# రానాకు రెండోసారి ఈడీ నోటీస్.. ఆగస్ట్ 11న విచారణకు రావాలని ఆదేశం




**హైదరాబాద్ పెన్ పవర్:** బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసులో నటుడు దగ్గుబాటి రానాకు ఎన్?ఫోర్స్?మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రెండో సారి నోటీస్ జారీ చేసింది. 2025, ఆగస్ట్ 11న తమ ముందు విచారణకు హాజరు కావాలని తాజా నోటీస్?లో ఆదేశించింది. కాగా, బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన సెలబ్రిటీలను విచారించేందుకు ఈడీ షెడ్యూల్ ఖరారు చేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్, విజయ్ దేవరకొండ, మంచులక్ష్మికి జులై 21న సమన్లు జారీ చేసింది. జులై 23న రానా దగ్గుబాటి, 30న ప్రకాశ్‌రాజ్, ఆగస్టు 6న విజయ్ దేవరకొండ, 13న మంచు లక్ష్మి విచారణకు హాజరు కావాలని ఈడీ ఆదేశించింది.

పాన్‌కార్డు సహా బ్యాంక్ లావాదేవీలు, లోన్ యాప్స్ కంపెనీలతో అగ్రిమెంట్లకు సంబంధించిన డాక్యుమెంట్లతో రావాలని నోటీసుల్లో స్పష్టం చేసింది. అయితే, వ్యక్తిగత కారణాల వల్ల జూలై 23న విచారణకు హాజరు కాలేనని.. కొంత సమయం కావాలని రానా ఈడీని అభ్యర్థించారు. రానా విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న ఈడీ.. 2025, ఆగస్ట్ 11న విచారణకు హాజరు కావాలని కొత్త తేదీ ఇచ్చింది. ఈ మేరకు బుధవారం (జూలై 23) రెండో సారి సమన్లు పంపింది. మరీ ఈ సారైనా రానా విచారణకు హాజరు అవుతారో లేదా చూడాలి.

కాగా, ప్రభుత్వం నిషేధించిన ఇల్లీగల్ బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ చేసిన ఆరోపణలపై హైదరాబాద్ మియాపూర్ పోలీస్ స్టేషన్?లో హీరోలు విజయ్ దేవరకొండ, దగ్గుబాటి రాణా, ప్రకాష్ రాజ్, మంచు లక్ష్మీలపై గ్యాంబ్లింగ్ యాక్ట్ కింద పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసిన విషయం తెలిసిందే. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ కేసులో మనీలాండరింగ్ జరిగినట్లు ఆరోపణలు రావడంతో ఈ కేసులోకి ఈడీ ఎంట్రీ ఇచ్చింది. ఈ మేరకు వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన ఎఫ్ఐఆర్ల ఆధారంగా ఈసీఐఆర్ నమోదు చేసి ఈడీ దర్యాప్తు మొదలు పెట్టింది.

పోలీసుల నుంచి ఈ కేసుకు సంబంధించిన వివరాలను సేకరించింది. మరిన్ని వివరాలు రాబట్టేందుకు నిందితులను విచారించాలని ఈడీ నిర్ణయించుకుంది.

ఇందులో భాగంగానే నిందితులకు ఈడీ నోటీసులు ఇచ్చింది. నటులు రానా, విజయ్ దేవరకొండ, ప్రకాష్ రాజ్, మంచు లక్ష్మి వంటి స్టార్ యాక్టర్లకు ఈడీ నోటీసులు ఇవ్వడంతో ఈ కేసులో ఏం జరగబోతుందనే దానిపై ఉత్కంఠ నెలకొంది.


# రిటర్న్ ఫైల్ చేయగానే టాక్స్ నోటీసు వచ్చిందా..? అయితే ఇలా చేయండి..




**హైదరాబాద్ పెన్ పవర్:** సాధారణంగా ఆదాయపు పన్ను రిటర్న్లు దాఖలు చేసిన తర్వాత చాలా మందికి నోటీసులు రావటం దేశంలో పెరిగింది. అయితే అలా నోటీసులు అందుకుంటే ఆందోళన చెందకుండా దానికి సరైన పద్ధతిలో స్పందించటం ముఖ్యం అని ఛార్టెడ్ అకౌంటెంట్లు చెబుతున్నారు. సాధారణంగా చూపిన ఆదాయంలో తేడాలు, అధిక విలువ కలిగిన ట్రాన్సాక్షన్స్ పేమెంట్స్, డిడక్షన్స్, తప్పుడు ఐటీఆర్ ఫైలింగ్ వంటి సమయంలో నోటీసులు వస్తుంటాయి. అధికారులను కలిసి వారు అడిగిన ప్రశ్నలకు బదులివ్వటం, సరైన డాక్యుమెంట్లను అందించటం సమస్యలను చాలా సమయాల్లో పరిష్కరిస్తుంటాయి. ఉదాహరణకు మీరు దాఖలు చేసిన ఐటీఆర్ యాన్యువల్ ఇన్ఫర్మేషన్ స్టేట్మెంట్ తో సరిపోలకపోతే నోటీసులు పొందే అవకాశం ఉంటుంది. ఏదైనా పన్ను నోటీసులు అందితే ముందు అవి ఏ కారణం వల్ల వచ్చాయనే విషయాన్ని గమనించాలే కానీ ఆందోళన చెందకూడదు. పన్ను అధికారుల వద్ద ఉన్న డేటాకు రిటర్న్ ఫైల్ చేసిన వ్యక్తి ఇచ్చిన సమాచారానికి మధ్య వ్యత్యాసం ఉన్నప్పుడు నోటీసులు రావటం.. వాటికి తగిన డాక్యుమెంట్లు ప్రొడ్యూస్ చేయటమనటం సహజమే.

వడ్డీ ఆదాయం, డివిడెండ్ ఆదాయం, క్యాపిటల్ గెయిన్స్, పెద్ద మొత్తంలో డబ్బు డిపాజిట్లు, ప్రాపర్టీ కొనుగోళ్లు వంటి పెద్ద ట్రాన్సాక్షలో తప్పుడు సమాచారం ఉన్నప్పుడు అధికారులు నోటీసులు పంపుతారు. నోటీసుపై అవగాహన వచ్చాక 15 రోజుల నుంచి 30 రోజుల్లోపు దానిపై స్పందించాల్సి ఉంటుంది. నోటీసులో పేర్కొన్న గడువు దాటితే పెనాల్టీలు ఎదుర్కోవాల్సి రావొచ్చు. నోటీసు అందుకున్న టాక్స్ పేయర్స్ ఆదాయపు పన్ను పోర్టల్ ద్వారా లాగిన్ అయ్యి ఈ ప్రొసీడింగ్స్ కింద వారు అడిగిన అంశానికి సంబంధించిన డాక్యుమెంట్లను అప్ లోడ్ చేయాలి. ఒక వేళ స్క్రుటినీ లేదా రీఅసెస్మెంట్ అడిగితే మీ టాక్స్ కన్సల్టెంట్ ను సంప్రదించటం ఉత్తమం. అలా చేయటం వల్ల సరైన పద్ధతిలో సమస్య పరిష్కారానికి వారు సహాయం చేస్తారు. చాలాసార్లు మిస్సింగ్ డేటా కోసం మాత్రమే నోటీసులు పంపుతుంటారు అధికారులు. ఈ సారి జరిగిన తప్పులను గ్రహించి భవిష్యత్తులో అలాంటివి జరగకుండా టాక్స్ ఫైలింగ్ చేయటం, అకౌంటింగ్ రికార్డులు మెయిన్టైన్ చేయటానికి దోహదపడుతుంది. సరైన విధంగా స్పందిస్తే సమస్యలు పరిష్కరించుకోవటం సులువని గుర్తుంచుకోండి.

# రాజ్యాంగంలోని 63వ అధికరణ ప్రకారం.. భారత ఉపరాష్ట్రపతి




**హైదరాబాద్ పెన్ పవర్:**రాజ్యాంగంలోని 63వ అధికరణ ప్రకారం భారతదేశానికి ఒక ఉపరాష్ట్రపతి ఉంటారు. రాష్ట్రపతి పదవి ఏ కారణంతోనైనా ఖాళీ అయినప్పటికి ఆ పదవిని తాత్కాలికంగా నిర్వహించడం అంటే నూతన రాష్ట్రపతిని ఎన్నుకునే వరకు రాష్ట్రపతి పదవీ బాధ్యతలను నిర్వర్తించడం కోసం భారత రాజ్యాంగం ఉపరాష్ట్రపతి పదవిని ఏర్పాటు చేసింది.

ఉపరాష్ట్రపతి పదవి ఏర్పాటును మన దేశం అమెరికా నుంచి గ్రహించింది. కానీ అమెరికాలో మాదిరిగా అధ్యక్ష పదవి ఖాళీ ఏర్పడితే ఉపాధ్యక్షుడు మిగిలిన పదవీకాలం మొత్తం అధ్యక్షుడిగా వ్యవహరించే పద్ధతిని మన దేశం అనుసరించలేదు. ఉపరాష్ట్రపతి కేవలం నిర్ణీత కాలానికి మాత్రమే తాత్కాలిక రాష్ట్రపతిగా వ్యవహరిస్తారు. ఎందుకంటే రాజ్యాంగంలో 62వ అధికరణ ప్రకారం రాష్ట్రపతి పదవి ఏ కారణంతోనైనా ఖాళీ ఏర్పడిన ఆరు నెలల్లోగా రాష్ట్రపతి పదవికి తప్పనిసరిగా ఎన్నిక నిర్వహించాలి.

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నిక చట్టం-1952

1997లో ఎన్నికల చట్టంలో కొన్ని సవరణలు చేశారు.

రూ. 15000 డిపాజిట్ చెల్లించాలి.

20 మంది ఎలక్టోరల్ కాలేజీ సభ్యులు ప్రతిపాదించగా మరో 20 మంది బలపరచాలి.

పోలై చెల్లిన ఓట్లలో 1/6వ వంతు ఓట్లను పొందిన వారికి మాత్రమే తిరిగి డిపాజిట్ చెల్లిస్తారు.

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించి వివాదాలను 71వ అధికరణను అనుసరించి సుప్రీంకోర్టు విచారిస్తుంది.

సుప్రీంకోర్టు 1957, 1974ల్లో తీర్పునిస్తూ ఎలక్టోరల్ కాలేజ్?లో ఏవైనా స్థానాలు ఖాళీగా ఉన్నా రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలు నిర్వహించవచ్చు.

**తొలగించే పద్ధతి**

ఉపరాష్ట్రపతి పదవీకాలం ముగియక ముందే రాజీనామా చేయాలనుకుంటే వారు తమ రాజీనామా పత్రాన్ని రాష్ట్రపతికి సమర్పించాలి.

అసమర్థత, దుష్ప్రవర్తన కారణాలపై ఉపరాష్ట్రపతిని అభిశంసన తీర్మానం ద్వారా ఉభయ సభలు సాధారణ మెజారిటీతో తొలగించవచ్చు.

ఉపరాష్ట్రపతిని తొలగించే తీర్మానం మొదట రాజ్యసభలోనే ప్రవేశపెట్టాలి.

కనీసం 50 మంది సభ్యుల సంతకాలతో కూడిన తీర్మాన నోటీసును 14 రోజుల ముందు సభాపతి అందించాలి.

90వ అధికరణ ప్రకారం తొలగింపు తీర్మాన నోటీసుపై చర్చ జరుగుతున్నప్పుడు ఉపరాష్ట్రపతి సభకు అధ్యక్షత వహించరాదు. కానీ, సభకు హాజరుకావచ్చు. చర్చలో పాల్గొనవచ్చు. సభ్యుల ప్రశ్నలకు సమాధానాలు చెప్పవచ్చు. కానీ అభిశంసన తీర్మానంపై ఓటు వేసే అధికారం ఉపరాష్ట్రపతికి ఉండదు.

ఉపరాష్ట్రపతి తొలగింపు తీర్మానంపై రాజ్యసభలో బలాబలాలు సమానమైనప్పటికీ ఉపరాష్ట్రపతి ఓటు వేయరాదు. ఎందుకంటే ఉపరాష్ట్రపతి రాజ్యసభ సమావేశాలకు అధ్యక్షత వహించే అవకాశం ఉండదు. అందువల్ల కాస్టింగ్ ఓటు వేయరాదు. అలాగే, ఉపరాష్ట్రపతి రాజ్యసభ సభ్యుడు కానందున సాధారణ ఓటు వేసే అవకాశం లేదు.

ఉపరాష్ట్రపతి తొలగింపు తీర్మానంపై చర్చ జరిగేటప్పుడు డిప్యూటీ చైర్మన్ రాజ్యసభకు అధ్యక్షత వహిస్తున్నందున వారు కాస్టింగ్?ఓటు వేసే అవకాశం కలిగి ఉంటారు.

రాజ్యసభ ఆమోదించి పంపిన తీర్మానాన్ని లోక్?సభ కూడా సాధారణ మెజారిటీతో ఆమోదించినప్పుడు వారు పదవి నుంచి వైదొలగాల్సి ఉంటుంది.

ఉపరాష్ట్రపతి తన తొలగింపు తీర్మానంపై ఓటింగ్?లో పాల్గొనే అవకాశం లేకపోయినా రాజ్యసభ చైర్మన్?గా ఉన్న కాలంలో ఒకవేళ ఏదైనా అంశంపై సభలో బలాబలాలు సమానమైనప్పుడు తన కాస్టింగ్ ఓటును వినియోగించవచ్చు.

ఉపరాష్ట్రపతి పదవికి ఖాళీ ఏర్పడినప్పుడు

ఉపరాష్ట్రపతి పదవిలో సాధారణ ఖాళీ ఏర్పడినప్పుడు గానీ లేక ఆకస్మిక ఖాళీ ఏర్పడినప్పుడు కానీ ఎంత కాలంలోగా ఆ పదవికి తిరిగి ఎన్నిక జరపాలి అనే అంశంపై రాజ్యాంగంలో ఎలాంటి ప్రస్తావన లేకపోవడం గమనార్హం. ఉపరాష్ట్రపతి పదవికి ఖాళీ ఏర్పడినప్పుడు నూతన ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నిక జరిగే వరకు వారు పదవిలో కొనసాగించవచ్చునని భావించవచ్చు.

**రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవీ బాధ్యతల నిర్వహణ చట్టం 1969**

రాజ్యాంగంలోని 70వ అధికరణ ప్రకారం కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో రాష్ట్రపతి పదవీ నిర్వహణ కోసం భారత పార్లమెంట్ ప్రత్యేక చట్టాలను చేయవచ్చు. 1969లో రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్ మరణించినప్పుడు ఉపరాష్ట్రపతి అయిన వి.వి.గిరి తాత్కాలిక రాష్ట్రపతిగా వ్యవహరించే సందర్భంలో రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేయడానికి తన పదవికి రాజీనామా చేసే సందర్భంలో నెలకొన్న సందిగ్ధంపై రాష్ట్రపతి వి.వి.గిరి సుప్రీంకోర్టు న్యాయ సలహాను కోరారు. అప్పుడు సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి తన రాజీనామా పత్రాన్ని సమర్పించారు. 1969లో భారత పార్లమెంట్, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవీ బాధ్యతల నిర్వహణ చట్టాన్ని ఆమోదించింది. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులకు ఒకేసారి ఖాళీ ఏర్పడినప్పుడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి లేదా సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయమూర్తి తాత్కాలిక రాష్ట్రపతిగా వ్యవహరించవచ్చని చట్టంలో పేర్కొన్నారు.

రాష్ట్రపతి తన పదవికి రాజీనామా చేసిన సందర్భంలో ఒకవేళ ఉపరాష్ట్రపతి పదవి ఖాళీగా ఉన్నట్లయితే తన రాజీనామా పత్రాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి అందించాలి. ఒకవేళ ఆ పదవి కూడా ఖాళీగా ఉన్నట్లయితే సీనియర్ న్యాయమూర్తికి అందించాలి.

**ఎన్నిక పద్ధతి**

రాజ్యాంగంలోని 66వ అధికరణ ఉపరాష్ట్రపతి ఎన్నిక పద్ధతిని గురించి తెలుపుతుంది. ఉపరాష్ట్రపతిని రాజ్యసభ, లోక్?సభలతో ఏర్పడిన ఎలక్టోరల్ కాలేజ్? నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతి ద్వారా ఎన్నుకుంటుంది. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో రాష్ట్రాల విధాన సభల సభ్యులు పాల్గొనడానికి అవకాశం కల్పించలేదు. కానీ భారత రాష్ట్రపతి నామినేట్ చేసే14 మంది పార్లమెంట్ సభ్యులకు (లోక్?సభలోని ఇద్దరు ఆంగ్లో ఇండియన్లకు, అలాగే రాజ్యసభకు రాష్ట్రపతి నామినేట్ చేసే 12 మంది సభ్యులకు) అవకాశం కల్పించారు.

104వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆంగ్లో ఇండియన్లను లోక్?సభకు నియమించే పద్ధతిని తొలగించారు.

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నిక చట్టం%-%1952ను అనుసరించి ఉపరాష్ట్రపతి ఎన్నిక జరుగుతుంది. ఉపరాష్ట్రపతి ఎన్నిక విషయంలో సవరణలు చేసే అధికారం పార్లమెంట్?కు ఉంటుంది. ఈ ఎన్నికలను కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తుంది.

1962 వరకు ఉపరాష్ట్రపతి ఎన్నిక ఉభయసభల సంయుక్త సమావేశంలో బహిరంగ ఓటింగ్ విధానంలో ఎన్నిక జరిగేది. 11వ రాజ్యాంగ సవరణను అనుసరించి 1962 నుంచి ఉపరాష్ట్రపతి ఎన్నిక రహస్య ఓటింగ్ విధానం ద్వారా జరుగుతుంది. 11వ రాజ్యాంగ సవరణ ప్రకారం ఉపరాష్ట్రపతిని ఎన్నుకునే ఎలక్టోరల్ కాలేజ్?లో ఖాళీలున్నాయనే కారణంతో ఏ వ్యక్తి కూడా ఉపరాష్ట్రపతి ఎన్నికను సవాలు చేస్తూ సుప్రీంకోర్టును సంప్రదించడానికి అవకాశం లేదని పేర్కొన్నది.

**అధికారాలు-విధులు**

రాజ్యాంగంలోని 64వ అధికరణ ప్రకారం ఉపరాష్ట్రపతి రాజ్యసభకు చైర్మన్?గా అధ్యక్షత వహించి నిర్వహిస్తారు. ఈ పద్ధతిని మన దేశం అమెరికా నుంచి గ్రహించింది.

రాజ్యాంగంలోని 65వ అధికరణ ప్రకారం రాష్ట్రపతి పదవి ఏ కారణంతోనైనా ఖాళీ అయితే ఉపరాష్ట్రపతి తాత్కాలిక రాష్ట్రపతిగా వ్యవహరిస్తారు.

ఉపరాష్ట్రపతి తాత్కాలిక రాష్ట్రపతిగా పదవీ బాధ్యతలు నిర్వహించేటప్పుడు రాజ్యసభ సమావేశాలకు అధ్యక్షత వహించరాదు.


ఉపరాష్ట్రపతి తాత్కాలిక రాష్ట్రపతిగా పనిచేసే కాలంలో ఉపరాష్ట్రపతి పదవిపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టరాదు.

తాత్కాలిక రాష్ట్రపతిగా వ్యవహరించినప్పుడు రాష్ట్రపతి పొందే జీతభత్యాలనే ఉపరాష్ట్రపతి కూడా పొందుతారు.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సమక్షంలో తాత్కాలిక రాష్ట్రపతిగా ప్రమాణం చేస్తారు.

భారతరత్న, పద్మ అవార్డులు వంటి అత్యున్నత అవార్డుల కమిటీకి చైర్మన్?గా వ్యవహరించవచ్చు.

# ఈకామర్స్ దిగ్గజం మింత్రాపై ఈడీ దర్యాప్తు.. పెట్టుబడి నిబంధనలు ఉల్లంఘనపై కేసు..




**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలోని ఈకామర్స్ ఫ్యాషన్ దిగ్గజ కంపెనీల్లో ఒకటి మింత్రా. అయితే కంపెనీపై ఈడీ అధికారులు తాజాగా కేసు నమోదు చేశారు. విదేశీ పెట్టుబడి నిబంధనలకు సంబంధించి మింత్రాతో పాటు అనుబంధ కంపెనీలు, డైరెక్టర్లపై దర్యాప్తులో భాగంగా కేసు రిజిస్టర్ చేసింది ఈడీ.మింత్రా సంస్థ రూ.వెయ్యి 654 కోట్ల విలువైన విదేశీ పెట్టుబడులు రూల్స్ వైలేట్ చేసినట్లు ఈడీ ఆరోపించింది. తమకు అందిన పక్కా సమాచారం ఆధారంగా మింత్రా డిజైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీపై బెంగళూరు జోనల్ ఆఫీసులో కేసు నమోదు చేసినట్లు ఈడీ వెల్లడించింది. మింత్రా సంస్థ హోల్ సేల్ క్యాష్ అండ్ క్యారీ వ్యాపారంలో ఉన్నట్లు చెప్పి విదేశీ ఇన్వెస్టర్ల నుంచి ఈ డబ్బును స్వీకరించినట్లు అధికారులు గుర్తించారు. మింత్రా ఎక్కువగా తన ఉత్పత్తులను వెక్టర్ ఈకామర్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థకు అమ్మగా.. విక్టర్ వాటిని రిటైలింగ్ చేసింది. ఇక్కడ అసలు ట్విస్ట్ ఏంటంటే వెక్టర్ సంస్థ, మింత్రా సంస్థలు ఒకే గ్రూప్ కంపెనీలు కావటమే. హోల్సేల్ క్యాష్ అండ్ క్యారీ వ్యాపారం చేస్తున్నామని చెప్పినప్పటికీ వాస్తవానికి మల్టీ బ్రాండ్ రిటైల్ ట్రేడింగ్ నిర్వహిస్తున్నట్లు ఈడీ ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఇక్కడ మింత్రా సంస్థ తన ఉత్పత్తులను నేరుగా రిటైల్ కస్టమర్లకు చేర్చకుండా మధ్యలో వెక్టర్ సంస్థను ఉపయోగించి తన వ్యాపారాన్ని హోల్ సేల్ మాదిరిగా చూపేందుకు ప్రయత్నించినట్లు తేలింది. 100 శాతం తన ఉత్పత్తులను మింత్రా వెక్టర్ సంస్థకే విక్రయించినప్పటికీ రెండు సంస్థల యాజమాన్యం ఒక్కటే కావటంతో అది ఫెమా చట్టాల ఉల్లంఘనగా మారిందని ఈడీ చెబుతోంది.ఫారెన్ డైరెక్ట్ ఇన్వెస్ట్మెంట్ చట్టాల్లో ఏప్రిల్ 1, 2010, అక్టోబర్ 1, 2010లో తీసుకొచ్చిన మార్పుల ప్రకారం దేశంలో హోల్ సేల్ వ్యాపారంలో ఉన్న సంస్థలు తమ రిలేటెడ్ పార్టీ సంస్థలకు 25 శాతం వస్తువులను మాత్రమే అమ్మే వీలుంది. కానీ పైన కేసులో మింత్రా తన రిలేటెడ్ ఎంటిటీ అయిన వెక్టర్ సంస్థకు 100 శాతం వస్తువులను హోల్ సేల్ పద్ధతిలో సరఫరా చేసిందని తేలింది. అయితే దీనిపై ఇప్పటి వరకు మింత్రా సంస్థ అధికారికంగా స్పందించలేదు.

## ఈకామర్స్ దిగ్గజం మింత్రాపై ఈడీ దర్యాప్తు..

## పెట్టుబడి నిబంధనలు ఉల్లంఘనపై కేసు..




**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలోని ఈకామర్స్ ఫ్యాషన్ దిగ్గజ కంపెనీల్లో ఒకటి మింత్రా. అయితే కంపెనీపై ఈడీ అధికారులు తాజాగా కేసు నమోదు చేశారు. విదేశీ పెట్టుబడి నిబంధనలకు సంబంధించి మింత్రాతో పాటు అనుబంధ కంపెనీలు, డైరెక్టర్లపై దర్యాప్తులో భాగంగా కేసు రిజిస్టర్ చేసింది ఈడీ.

మింత్రా సంస్థ రూ.వెయ్యి 654 కోట్ల విలువైన విదేశీ పెట్టుబడులు రూల్స్ వైలేట్ చేసినట్లు ఈడీ ఆరోపించింది. తమకు అందిన పక్కా సమాచారం ఆధారంగా మింత్రా డిజైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీపై బెంగళూరు జోనల్ ఆఫీసులో కేసు నమోదు చేసినట్లు ఈడీ వెల్లడించింది. మింత్రా సంస్థ హెూల్ సేల్ క్యాష్ అండ్ క్యారీ వ్యాపారంలో ఉన్నట్లు చెప్పి విదేశీ ఇన్వెస్టర్ల నుంచి ఈ డబ్బును స్వీకరించినట్లు అధికారులు గుర్తించారు. మింత్రా ఎక్కువగా తన ఉత్పత్తులను వెక్టర్ ఈకామర్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థకు అమ్మగా.. విక్టర్ వాటిని రిటైలింగ్ చేసింది. ఇక్కడ అసలు ట్విస్ట్ ఏంటంటే వెక్టర్ సంస్థ, మింత్రా సంస్థలు ఒకే గ్రూప్ కంపెనీలు కావటమే. హెూల్‌సేల్ క్యాష్ అండ్ క్యారీ వ్యాపారం చేస్తున్నామని చెప్పినప్పటికీ వాస్తవానికి మల్టీ బ్రాండ్ రిటైల్ ట్రేడింగ్ నిర్వహిస్తున్నట్లు ఈడీ ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఇక్కడ మింత్రా సంస్థ తన ఉత్పత్తులను నేరుగా రిటైల్ కస్టమర్లకు చేర్చకుండా మధ్యలో వెక్టర్ సంస్థను ఉపయోగించి తన వ్యాపారాన్ని హెూల్ సేల్ మాదిరిగా చూపేందుకు ప్రయత్నించినట్లు తేలింది. 100 శాతం తన ఉత్పత్తులను మింత్రా వెక్టర్ సంస్థకే విక్రయించినప్పటికీ రెండు సంస్థల యాజమాన్యం ఒక్కటే కావటంతో అది ఫెమా చట్టాల ఉల్లంఘనగా మారిందని ఈడీ చెబుతోంది. ఫారెన్ డైరెక్ట్ ఇన్వెస్ట్మెంట్ చట్టాల్లో ఏప్రిల్ 1, 2010, అక్టోబర్ 1, 2010లో తీసుకొచ్చిన మార్పుల ప్రకారం దేశంలో హెూల్ సేల్ వ్యాపారంలో ఉన్న సంస్థలు తమ రిలేటెడ్ పార్టీ సంస్థలకు 25 శాతం వస్తువులను మాత్రమే అమ్మే వీలుంది. కానీ పైన కేసులో మింత్రా తన రిలేటెడ్ ఎంటిటీ అయిన వెక్టర్ సంస్థకు 100 శాతం వస్తువులను హెూల్ సేల్ పద్ధతిలో సరఫరా చేసిందని తేలింది. అయితే దీనిపై ఇప్పటి వరకు మింత్రా సంస్థ అధికారికంగా స్పందించలేదు.

## ఎయిరిండియాలో ఎఫ్.సీ.ఎస్ తనిఖీలు పూర్తి... రిజల్ట్ ఏమిటంటే..!

**హైదరాబాద్ పెన్ పవర్:** అహ్మదాబాద్ లో జరిగిన ఘోర ప్రమాదం అనంతరం ఎయిరిండియాలో తనిఖీలపై డీజీసీఏ కీలక ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఎయిరిండియా బోయింగ్ 787 ప్రమాదంపై ప్రాథమిక దర్యాప్తు నివేదిక.. ప్రమాదానికి ముందు స్విచ్ లు ఆపివేయబడ్డాయని పేర్కొన్న కొద్దిసేపటికే డీజీసీఏ నుంచి ఈ ఆదేశం వచ్చింది. ఈ సమయంలో ఎయిరిండియా స్పందించింది.

అవును... బోయింగ్ 787, 737 విమానాలలో ఇంధన స్విచ్ లాకింగ్ (ఎఫ్.సీ.ఎస్) వ్యవస్థను తనిఖీ చేయాలని విమానయాన సంస్థలను కోరుతూ జూలై 14న డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో... తాజాగా ఎయిరిండియా ఆ తనిఖీలను పూర్తి చేసింది.. ఫలితాన్ని వెల్లడించింది. ఈ సందర్భంగా స్పందించిన ఎయిరిండియా సంస్థ... తన విమానంలోని అన్ని బోయింగ్ 787, బోయింగ్ 737 విమానాలలో ఇంధన నియంత్రణ స్విచ్ ల లాకింగ్ విధానంపై ముందు జాగ్రత్త తనిఖీలను పూర్తి చేసిందని తెలిపింది. ఈ సందర్భంగా... ఎటువంటి సమస్యలు కనుగొనబడలేదని ఎయిర్ లైన్స్ నిర్ధారించింది. ఈ విషయాన్ని నియంత్రణ సంస్థకు తెలిపింది!కాగా.. జూలై 12న విడుదలైన బోయింగ్ 787-8 ప్రమాదానికి సంబంధించిన ప్రాథమిక నివేదికలో.. ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ).. విమానం రెండు ఇంజిన్ లకు ఇంధన సరఫరా ఒక సెకను వ్యవధిలో నిలిపివేయబడిందని, దీని వలన టేకాఫ్ అయిన కొన్ని క్షణాల్లోనే కాక్ పిట్ లో గందరగోళం ఏర్పడిందని పేర్కొన్న సంగతి తెలిసిందే.

# పబ్ జీ, బెట్టింగ్ యాప్సే కాదు.. లూడో గేమ్ కూడా ప్రాణాలు తీస్తోంది.. హైదరాబాద్‌లో రూ.5 లక్షలు పోగొట్టుకుని..



**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ పెన్ పవర్:పబ్జీ గేమ్ ఎంత మంది పిల్లలు, టీనేజ్ యువకుల ప్రాణాలు పొట్టన పెట్టుకుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆ తర్వాత బెట్టింగ్ యాప్స్ బారిన పడి ఇప్పటికీ ఎంతో మంది ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, విద్యార్థులు నష్టపోతున్నారు. కొందరు ప్రాణాలు తీసుకుంటున్నారు. అయితే వీటితో పాటు ఏదో సరదాగా ఇంటి పట్టున టైం పాస్ కు ఆడుకునే లూడో గేమ్ కూడా యువకుల ప్రాణాలు తీస్తోంది. అలా ప్రాణాలు పోగొట్టుకున్న హైదరాబాద్ యువకుని స్టోరీ ఇది. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం.. గడ్డమీది వెంకటేష్ (23) అనే యువకుడు లూడో గేమ్ ఆడుతూ రూ.5 లక్షలు పోగొట్టుకున్నా. తీవ్ర నష్టాలతో ఏం చేయాలో తెలియక విషం తాగి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. మహబూబ్ నగర్ జిల్లా నర్వా మండలం జక్లేర్ గ్రామానికి చెందిన వెంకటేష్ గత నాలుగేళ్లుగా హైదరాబాద్ లో ఉంటున్నాడు. రోస్ట్ కేఫ్ లో గార్డెనర్ గా పనిచేస్తూ.. ఈజీ మనీ కోసం మొబైల్ యాప్ ద్వారా లూడో గేమ్ ఆడటానికి అలవాటు పడ్డాడు. అయితే ఈ గేమ్ లో నష్టాలు వస్తుండటంతో.. రెవెంజ్ ప్లేయింగ్ మొదలు పెట్టాడు. అంటే పోగొట్టుకున్న డబ్బులు సంపాదించాలని ఎక్కువ పందెం కాస్తూ మళ్లీ ఆడటం. ఆడే కొద్దీ డబ్బులు పోవడంతో పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయాడు. ఐదు లక్షల రూపాయల వరకు అప్పు చేశాడు. తనకు వచ్చే జీతానికి.. చేసిన అప్పులకు మోయలేని భారంగా భావించి.. అప్పు తీర్చలేక విషం తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కేవలం 23 ఏళ్ల వయసులో జీవితాన్ని ముగించడంతో కుటుంబ సభ్యులు, స్నేహితులు తీవ్ర ఆవేదనలో మునిగిపోయారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇతని తోపాటు ఎంత మంది ఆడారు.. అనే కోణంలో విచారిస్తున్నారు.

సింపుల్ గేమ్స్ అని.. అప్పు తెచ్చి మరీ ఆటలు ఆడుతూ జీవితాలను రిస్క్ లో పడేసుకుంటున్నారు యువతీయువకులు. గ్యాంబ్లింగ్ మొదట్లో డబ్బులు వచ్చినట్లే అనిపించినా.. ఆ పోవడం మొదలు పెడితే కోలుకోలేని దెబ్బ తీస్తాయి. తెలివితో సంపాదించాలి కానీ.. ఈజీ మనీ పేరున ఇలాంటి చట్ట విరుద్ధమైన ఆటలు ఆడి జీవితం నాశనం చేసుకోవద్దని పోలీసులు సూచిస్తున్నారు.

# మన శరీరంలో అతిపెద్ద అవయవాన్ని కాపాడే 3 వెజిటబుల్స్ ఇవే!

- శరీర ఆరోగ్యంలో అత్యంత కీలక అవయవం కాలేయం
- బ్రకోలి, బీట్‌రూట్, ఆర్టిచోక్‌లతో కాలేయానికి ఆరోగ్యం
- కాలేయం నుంచి విషపదార్థాలను తొలగించే వెజిటబుల్స్




**హైదరాబాద్ పెన్ పవర్:**ఆరోగ్యకరమైన జీవనశైలిలో కాలేయం కీలక పాత్ర పోషిస్తుంది. కాలేయం మన శరీరంలో అతి పెద్ద అవయవమే కాదు, అత్యంత ముఖ్యమైనది కూడా. మన కాలేయాన్ని సంరక్షించుకోవడానికి కొన్ని అద్భుతమైన కూరగాయలు సహాయపడతాయి. అవి శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపడంలో, కణాలను రక్షించడంలో మరియు కాలేయ పనితీరును మెరుగుపరచడంలో దోహదపడతాయి. మీ రోజువారీ ఆహారంలో బ్రకోలి, బీట్‌రూట్ మరియు ఆర్టిచోక్‌లను చేర్చుకోవడం వల్ల కాలేయానికి ఎంతో మేలు జరుగుతుంది. బ్రకోలి: కాలేయ శుద్ధికి ఉత్తమం బ్రకోలిలో సల్ఫోరాఫేన్‌లు అనే శక్తివంతమైన సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి కాలేయానికి సహజంగా లభించే డిటాక్సిఫికేషన్ ప్రక్రియలకు మద్దతు ఇస్తాయి. శరీరంలో పేరుకుపోయిన హానికరమైన విష పదార్థాలను సమర్థవంతంగా తొలగించడంలో ఇవి కీలకపాత్ర పోషిస్తాయి, తద్వారా కాలేయం ఆరోగ్యంగా ఉండటానికి తోడ్పడతాయి.

బీట్‌రూట్: ఒత్తిడిని తగ్గించి, కాలేయ ఎంజైమ్‌లను నియంత్రణలో ఉంచుతుంది అద్భుతమైన ఎరుపు రంగులో ఉండే బీట్‌రూట్‌లో బీటలైన్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు. ఈ యాంటీఆక్సిడెంట్లు కాలేయంపై పడే ఆక్సీకరణ ఒత్తిడిని గణనీయంగా తగ్గిస్తాయి. అంతేకాకుండా, ఇవి కాలేయ ఎంజైమ్‌ల స్థాయిలను సాధారణ స్థితిలో ఉంచడంలో సహాయపడతాయి, తద్వారా కాలేయ పనితీరు సక్రమంగా జరిగేలా చూస్తాయి.

ఆర్టిచోక్: కాలేయ కణాల పునరుత్పత్తికి, బైల్ ఉత్పత్తికి ఆర్టిచోక్‌లో సైనరిన్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది కాలేయ కణాలను రక్షించడమే కాకుండా, దెబ్బతిన్న కణాల పునరుత్పత్తిని ప్రోత్సహిస్తుంది. కాలేయ ఆరోగ్యానికి బైల్ ఉత్పత్తి అత్యవసరం. ఆర్టిచోక్‌లు ఈ బైల్ ఉత్పత్తిని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఈ బైల్ అనేది జీర్ణక్రియకు మరియు కొవ్వులను విచ్ఛిన్నం చేయడానికి అవసరం.

ఈ కూరగాయలను మీ ఆహారంలో క్రమం తప్పకుండా చేర్చుకోవడం ద్వారా కాలేయానికి అవసరమైన పోషకాలు అంది, అది సమర్థవంతంగా పనిచేయడానికి మరియు ఆరోగ్యంగా ఉండటానికి తోడ్పడుతుంది.

# మళ్లీ కూటమిదే అధికారం.. రాసిపెట్టుకోండి: చంద్రబాబు




**హైదరాబాద్ పెన్ పవర్:**ఏపీ సీఎం చంద్రబాబు సంచలన ప్రకటన చేశారు. మరోసారి జరిగే ఎన్నికల్లో కూడా.. కూటమి అధికారం లోకి వస్తుందన్నారు. అవసరమైతే.. తాను చెప్పింది రాసిపెట్టుకోవాలని ఆయన పెట్టుబడిదారులకు సూ చించారు. %--%రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేవారు తరచుగా అడుగుతున్న ప్రశ్న ఇదే. మళ్లీ మీరే అధికా రంలోకి వస్తున్నారా? అని. ఔను. వారికి నేను ఒక్కటే చెబుతున్నా.. మళ్లీ వచ్చేది కూటమి ప్రభుత్వమే. ఈ విషయంలో ఎవరికీ ఎలాంటి సందేహం అవసరం లేదు. దీనికి నేను హామీ ఇస్తున్నా. - అని చంద్రబాబు తేల్చి చెప్పారు.

విజయవాడలో జరిగిన ప్రపంచ పెట్టుబడిదారుల సమావేశంలో చంద్రబాబు ప్రసంగించారు. ఈ సంద ర్భంగా ఆయన పెట్టుబడి దారుల సందేహాలకు సమాధానం ఇచ్చారు. విశాఖ, కాకినాడలు.. హైడ్రోజన్ ఉత్పత్తికి కేంద్రంగా మారాయని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ల్యాండ్ బ్యాంకు కూడా ఉందన్నారు. దీనిని నిర్ణీత ధరలకే కేటాయిస్తున్నామని.. ప్రభుత్వం నుంచి సహకారం పూర్తిగా ఉంటుందన్నారు. సింగిల్ విండో విధానాలను అమలు చేయడం ద్వారా పెట్టుబడిదారులకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు.

దావోస్ నుంచి లూలూ ప్రతినిధులు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారని.. వారికి కూడా ఇదే అప్పానని అన్నారు. విజయవాడ, విశాఖలో లులు మాల్స్ ఏర్పాటుకు ఆ సంస్థ ముందుకొ చ్చిందన్నారు. ఇతర పెట్టుబడి దారులు కూడా ఇదే మార్గాన్ని అనుసరించాలని సూచించారు. మరోసారి వచ్చేది కూడా తమ ప్రభుత్వమేనని.. పెట్టుబడి దారులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటామని చెప్పారు. గ్రీన్ హైడ్రోజన్, అమ్మోనియా ఎగుమతులకు విశాఖ, కాకినాడకు విస్తృత అవకాశాలు ఉన్నాయని వివరించారు.

దేశంలో మొట్ట మొదటి హైడ్రోజన్ వ్యాలీగా ఏపీ అవతరించనుందని తెలిపారు. గూగుల్ సంస్థ త్వరలోనే విశాఖలో అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోందన్నారు. బిల్‌గేట్స్ ఫౌండేషన్‌తో కలిసిఏపీ ప్రభుత్వం పనిచేస్తోందని... కాబట్టి పెట్టుబడి దారులకుఎలాంటి అనుమానాలు అవసరం లేదన్నారు. %--%రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి.. పెట్టుబడి దారులను తరిమేసిన ఒక భూతాన్ని తాము భూస్థాపితం చేస్తున్నామని.. ఇది వేగంగా జరుగుతోందని.. కాబట్టి ఎవరూ ఏపీపై సందేహాలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని%--% చంద్రబాబు చెప్పారు.

# భారత్ కంటే పాకిస్తాన్ సురక్షిత దేశమా..? నంబియో 2025 నివేదికలో షాకింగ్ నిజాలు!



**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రపంచ దేశాల భద్రతా స్థాయిలను అంచనా వేసే నంబియో 2025 మిడ్-ఇయర్ సేఫ్టీ ఇండెక్స్ నివేదిక తాజాగా వెలువడింది. ఈ నివేదిక పలు ఆశ్చర్యకరమైన అంశాలను వెలుగులోకి తీసుకురాగా, అందులో భారత్ కంటే పాకిస్తాన్ భద్రతలో మెరుగైన స్థానంలో ఉండటం విశేషంగా చర్చకు దారితీసింది.

**టాప్‌లో ఆండోరా**

ప్రపంచంలోనే అత్యంత సురక్షితమైన దేశంగా యూరప్‌లోని చిన్న దేశం ఆండోరా నిలిచింది. ఫ్రాన్స్, స్పెయిన్ మధ్య ఉన్న పైరెనీస్ పర్వత ప్రాంతాల్లో ఉండే ఈ దేశం, నంబియో సేఫ్టీ ఇండెక్స్ ప్రకారం 84.7 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది.

**మిడిల్ ఈస్ట్ దేశాల అద్భుత ప్రదర్శన**

మిడిల్ ఈస్ట్ దేశాలైన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఖతార్, ఒమన్ దేశాలు అత్యల్ప క్రైమ్ రేటుతో అత్యంత సురక్షితంగా ఉన్నట్లు నివేదిక వెల్లడించింది. ముఖ్యంగా UAE 85.2 స్కోరు నమోదు చేసి అగ్రస్థానంలో నిలిచింది. ఈ దేశాల్లోని ప్రభుత్వాల కఠిన నిబంధనలు, మెరుగైన మౌలిక సదుపాయాలు, పటిష్టమైన పాలనకు ఇది నిదర్శనం.

**భారతదేశం స్థానం?**

భారతదేశం 147 దేశాల జాబితాలో 66వ స్థానంలో నిలిచింది. ఇది 55.7 స్కోరు సాధించింది. ఆశ్చర్యకరంగా భారత్ కంటే మెరుగైన స్థానాల్లో శ్రీలంక (59వ స్థానం), పాకిస్తాన్ (65వ స్థానం) ఉన్నాయి. పాకిస్తాన్ 65వ స్థానం పొందడం చాలా మందికి షాకింగ్ అంశంగా మారింది.

**ఇతర దేశాల ర్యాంకులు**

UAE - 85.2 పాయింట్లు, ఆండోరా - 84.7 పాయింట్లు, యూకే - 47వ స్థానం, అమెరికా - 89వ స్థానంలో నిలిచాయి.

**ఈ ర్యాంకింగ్స్ ఎలా ఇస్తారు?**

నంబియో అనేది ఒక క్రౌడ్‌సోర్స్ గ్లోబల్ డేటాబేస్. ఇందులో వాలంటీర్లు అందించే డేటాను ఆధారంగా తీసుకుని నేరాల స్థాయి, భద్రతా పరిస్థితులు, ప్రజల ఫీడ్‌బ్యాక్ ఆధారంగా సేఫ్టీ ఇండెక్స్ను రూపొందిస్తారు. ఈ సూచికలో ఎక్కువ స్కోరు వచ్చిన దేశాలను అత్యంత సురక్షిత దేశాలుగా పరిగణిస్తారు.

పాకిస్తాన్ వంటి దేశం భద్రత పరంగా భారతదేశాన్ని దాటేయడం భారత ప్రజల్లో ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఇది భారత ప్రభుత్వానికి ఒక ముఖ్యమైన సూచనగా చెప్పుకోవచ్చు. నగర భద్రత, మహిళల రక్షణ, పోలీసు వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని. అదే సమయంలో, దేశ ప్రజలు కూడా చట్టాలకు కట్టుబడి, సామాజిక బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# నాగబాబుకు మంత్రి పదవి పై పవన్ క్లారిటీ ఇచ్చారుగా?

**హైదరాబాద్ పెన్ పవర్:**జనసేన ఎమ్మెల్సీ నాగబాబుకు మంత్రి పదవిపై పవన్ కల్యాణ్ క్లారిటీ ఇచ్చారు. తానే మంత్రి పదవిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పారు. నాగబాబుకు మంత్రి పదవి ఇచ్చేవిషయంపై ఇప్పటి వరకూ చర్చ అంటూ ఏమీ జరగలేదని తెలిపారు. అయితే ఒక విషయం మాత్రం పవన్ కల్యాణ్ చెప్పారు. చంద్రబాబు నాయుడు తీసుకోవాల్సిన నిర్ణయం తీసుకున్నారని, కానీ తాను మాత్రమే దీనిపై ఆలోచిస్తున్నానని చెప్పడంతో పవన్ కల్యాణ్ నిర్ణయం వల్లనే నాగబాబుకు మంత్రి పదవి ఆగిందని అనుకోవాలి. రాజకీయాల్లో ఉన్నప్పుడు కొన్నిసార్లు ఇబ్బందులు తప్పవన్నకల్యాణ్ ఆగస్టులో పదవుల విస్తరణపై తుది నిర్ణయం తీసుకుంటానని చెప్పారు.

**తాజా వ్యాఖ్యలు వింటే...**

పవన్ కల్యాణ్ తాజా వ్యాఖ్యలు వింటే నాగబాబుకు మంత్రి పదవి దక్కే అవకాశం కనిపించడం లేదు. కుటుంబంలోని వారికే పదవులు ఇస్తున్నారని, ఒకే సామాజికవర్గానికి పదవులను పంచుతున్నారన్న అపప్రథను తాను ఎదుర్కోనాల్సి వస్తుందని పవన్ కల్యాణ్ నాగబాబుకు మంత్రి పదవి విషయంలో ఆలోచిస్తున్నట్లు కనపడుతుంది. ఇప్పటికే జనసేనకు చెందిన ముగ్గురు మంత్రులుంటే అందులో ఇద్దరు కాపు సామాజికవర్గానికి చెందిన వారే. శాసనమండలిలో ఉన్న ఇద్దరు కూడా కాపు సామాజికవర్గానికి చెందిన వారే. ఇక మరో మంత్రి పదవి కూడా కాపు సామాజికవర్గానికి ఇస్తే తనపై కుల ముద్ర పడుతుందేమోనని పవన్ కల్యాణ్ భయపడుతున్నట్లు తెలిసింది.

# ప్రయాణాలు మానుకోండి.. ఉద్యోగులూ వర్క్ ఫ్రం చేసుకోండి




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మరో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ నెల 26వ తేదీ వరకూ రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశముందని తెలిపింది. ఉపతితల ఆవర్తన ప్రభావంతో పాటు రుతుపవనాలు వేగంగా విస్తరించడంతో, బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా భారీ వర్షాలు పడతాయని హెచ్చ రించింది. బలమైన ఈదురుగాలులతో పాటు ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం పడుతుందని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. కొన్ని చోట్ల పిడుగులు కూడా పడే అవకాశముందని వాతావరణ శాఖ వార్నింగ్ ఇచ్చింది.

**ఆరెంజ్ అలెర్ట్ జారీ...**

తెలంగాణలోనూ నాలుగు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. హైదరాబాద్ నగరంలోనూ కుండపోత వర్షం కురుస్తుందని తెలిపింది. సాఫ్ట్ వేర్ కంపెనీలు వర్క్ ఫ్రం ఇస్తే మేలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ అధికారులతో పాటు, ట్రాఫిక్ పోలీసులు కూడా సూచించారు. ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, మంచిర్యాల, కొమ్రంభీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశముందని హెచ్చరించింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చసింది. అలాగే మహబూబాబాద్, వికారాబాద్, సిద్ధిపేట్, జనగాం, హన్మకొండ, వరంగల్, ఖమ్మం, పెద్దపల్లి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, నిజామాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశముందని చెప్పింది.

# ముంబైతో లింకులున్న హైద్రాబాద్ డ్రగ్స్ ముఠా అరెస్టు..

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ నగరంలో డ్రగ్స్ దందాలక పాల్పడుతున్న వారిపై ఉక్కుపాదం మోపుతున్నారు నార్కోటిక్స్ పోలీసులు. అయితే ఎన్ని దాడులు చేసినా అక్కడక్కడ రహస్యంగా దందా నడుపుతూనే ఉన్నారు. బుధవారం (జులై 23) హైదరాబాద్ లో మరోసారి డ్రగ్స్ ముఠా పట్టుబడటం కలకలం రేపింది. బుధవారం నార్కోటిక్స్ వింగ్ పోలీసుల దాడుల్లో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. ముంబైతో సంబంధం ఉన్న హైదరాబాద్ ముఠాను అదుపులోకి తీసుకున్నారు. కొకైన్, ఎఫిడ్రన్ సరఫరా చేస్తున్న 9 మంది డ్రగ్స్ పెడ్లర్లు అరెస్టు చేశారు పోలీసులు.

ఆరుగురు కొకైన్, మరో ముగ్గురు మియావ్ మియావ్ %వీణ% డ్రగ్ అఫెండర్స్ లను అదుపులోకి తీసుకున్నారు నార్కోటిక్ వింగ్ పోలీసులు. నిందితుల నుండి 286 గ్రాముల కొకైన్, 11 ఎక్సాటసీ పిల్స్, 12 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కంట్రీ మేడ్ తుపాకీ, ఆరు రౌండ్ల లైవ్ బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నారు.

ఈ దాడుల్లో వీరితోపాటు డ్రగ్ ట్రాఫికింగ్‌కు పాల్పడుతున్న మరో ఇద్దరు విదేశీయులను కూడా అదుపులోకి తీసుకున్నారు. త్వరలోనే వీరిని డిపోర్టేషన్ చేయనున్నారు. ఈ సందర్భంగా సీపీ ఆరంద్ మాట్లాడుతూ.. కాటేదాన్ లో డ్రగ్స్ దందా చేస్తున్న మరో వ్యక్తిని పట్టుకున్నామని .. నిందితులకు ముంబైతో లింకులున్నాయని తెలిపారు. నైజీరియన్లతో పాటు ఏడు మంది అరెస్టు చేశామని.. నిందితుల్లో ఒకరు సాఫ్ట్ వేర్ ఇంజినీర్ కూడా ఉన్నారని తెలిపారు. యాంటీ నార్కోటిక్స్ బ్యూరో పోలీసులు ముంబైతో సంబంధం ఉన్న మూడు టీంలను పట్టుకున్నట్లు సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. మొత్తం తొమ్మిది మంది ఫెడ్లర్లు, ట్రాన్స్ పోర్టర్లు లను పెట్టుకున్నట్లు చెప్పారు. ఆ దాడిలో మొత్తం 300 గ్రాముల కొకైన్, 100 గ్రాముల మెఫాడ్రిన్, ఒక పిస్టల్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు సీపీ సీవీ ఆనంద్. ఈ సందర్భంగా సీపీ ఆనంద్ కామెంట్స్:

పెడ్లర్లు ఆయుధాలు వినియోగిస్తారు అని అనుమానం






ఉండింది..ఈరోజు నిరూపణ అయ్యింది.

మొత్తం మూడు ముఠాలను పట్టుకుంటే.. అందులో మొదటి కేసులో మహారాష్ట్రతో లింక్ ఉంది

హైద్రాబాద్ లో గత కొద్ది రోజుల క్రితం రవి వర్మ, సచిన్ అనే ఇద్దర్ని డ్రగ్ కేసులో పట్టుకున్నాం

ఆ ఇద్దర్ని విచారించినపుడు ప్రేమ్ ఉపాధ్యాయ్ అనే పెడ్లర్ పాత్ర వెలుగులోకి వచ్చింది..

2022 లో ప్రేమ్ డ్రగ్స్ వాడటం మొదలు పెట్టాడు. నల్లకుంట, శేరిలింగంపల్లి లో అతనిపై రెండు కేసులు ఉన్నాయి

ప్రేమ్ కు ముంబయికు చెందిన డ్రగ్ ముఠాలతో లింకులు ఏర్పడ్డాయి.

ముంబయి కు చెందిన ముజాయిత్ అనే డ్రగ్ పెడ్లర్.. నైజీరియన్ ల నుంచి డ్రగ్స్ కొనుగోలు చేస్తాడు

సముద్ర మార్గం ద్వారా కొకైన్ తెప్పిస్తాడు

ముజాయిత్ తన సబ్ సప్లయర్స్ ద్వారా పెడ్లింగ్ చేస్తాడు..

ఆర్థికంగా వీక్ గా ఉన్న ఇద్దరు ఎలక్ట్రీషియన్లను సబ్ పెడ్లర్లు గా మార్చుకున్నాడు

ముజాయిత్ కు చెందిన సప్లయర్లు చైతన్య, ఖాన్ ఇద్దరు ముఠాగా ఏర్పడి హైదరాబాద్ లో సప్లై చేస్తున్నారు..

ఈ ఇద్దరితో ప్రేమ్ ఉపాధ్యాయ్ వీరితో డ్రగ్స్ కొనుగోలు చేసి అమ్ముతున్నాడు

ప్రేమ్ నుండి 276 గ్రామ్ కొకైన్ సీజ్ చేశాము. సీజ్ చేసిన కొకైన్ డ్రగ్స్ విలువ రూ.69 లక్షలు ఉంటుంది..

మెఫాడ్రిన్ డ్రగ్స్ సరఫరా చేస్తున్న రెండో గ్యాంగ్:

ఈ రెండో గ్యాంగ్ లో పవన్ భాటి, హేమ సింగ్ కీలకంగా ఉన్నారు

కాటేదాన్ చెందిన జితేందర్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నాము

జితేందర్ రాజస్తాన్ కు చెందిన వాడు..చిన్న వయసులో నగరానికి వచ్చాడు

మిఠాయి తయారీ చేయడం నేర్చుకున్నాడు.. స్వీట్ షాప్ పెట్టుకుని నష్టాలు రావడంతో మూసి వేశాడు

ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న సమయంలో జితేందర్ కు పవన్ భాటి పరిచయం అయ్యాడు.

ఆర్థికంగా బలపడటానికి ఇద్దరు డ్రగ్స్ అమ్మటమే మార్గం అనే నిర్ణయానికి వచ్చారు. 2022 నుండి డ్రగ్స్ విక్రయిస్తున్నారు

సురేందర్, హనుమాన్ అనే ఇద్దరు రాజస్తాన్ కు చెందిన వారి నుండి వీళ్లు డ్రగ్స్ కొనుగోలు చేస్తున్నారు.

డ్రగ్స్ విక్రయం ప్రమాదకరమైన బిజినెస్ కాబట్టి ఆయుధం ఉండాలి అని జితేందర్ పవన్ భాటియా బావించారు..

జితేందర్ పవన్ తో చర్చించి ఒక 75 వేలు తో ఒక కంట్రీ మేడ్ గన్ కొన్నాడు

కాటేదన్ లో ఒక రౌండ్ ఫైరింగ్ చేశాడు. ఈ కేసులో మొత్తం ముఠాను పట్టుకున్నాము

**మూడవ గ్యాంగ్:**

మూడవ గ్యాంగ్ బొల్లాంర పీఎస్ పరిధిలో పట్టుబడ్డారు.

హర్ష అనే నిందితుడు బీటెక్ చదివి సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పని చేస్తున్నాడు

గర్ల్ ఫ్రెండ్ మోసం చేసింది అని డ్రగ్స్ కు అలవాటు పడ్డాడు

హర్ష కు గోవా కి చెందిన పెడ్లర్ క్రిస్ తో పరిచయం ఏర్పడింది..

ముందుగా హర్ష డ్రగ్స్ వినియోగించడం మొదలు పెట్టాడు..

అనంతరం తానే పెడ్లర్ గా మారి విక్రయించడం మొదలు పెట్టాడు

హర్ష నుండి 10 గ్రాముల కొకైన్ ఎక్స్ టసీ పిల్ స్వాధీనం చేసుకున్నాము

అతన్ని విచారించగా ఇద్దరు నైజీరియన్ల పాత్ర వెలుగు చూసింది

ఇద్దరు నైజీరియన్ లు వీసా ముగిసినా కూడా ఇక్కడే ఉంటున్నారు

క్లెమెంట్ అనే నైజిరియన్ చీటింగ్ కేసులో చండీగఢ్ లో అరెస్ట్ అయ్యాడు.

నాలుగు నగరాల్లో తిరుగుతూ ఉన్నాడు.

నైజీరియన్ లు అరెస్ట్ చేసి జైలుకు పంపాకా బయటకు వచ్చి మిస్ అవుతున్నారు

ఇష్యూ చేసినా కూడా వారు దొరకడం లేదు..

అందుకే ఈ ఇద్దర్ని వారి దేశాలకు డిపోర్ట్ చేస్తాము

విదేశీయులను డిపోర్ట్ చేయడం చాలా కష్ట సాధ్యం అయిన పని.. ఇది మాకు పనిష్మెంట్ లాంటిది

డిపార్ట్ చేయడానికి ఎమర్జెన్సీ ట్రావెల్ సర్టిఫికెట్ పొందాలి.. అది పొందడం చాలా కష్టం

ట్రావెల్ సర్టిఫికెట్ పొందిన తర్వాత %ఖీ==ా వఇఉ% పర్మిషన్ ఇస్తారు.

అప్పుడు ఎయిర్ టికెట్ బుక్ చేయాలి..ఇది చాలా శ్రమతో కొడుకున్న పని.. అప్పటి వరకు వాళ్ల బాధ్యత మాది

గత మూడేళ్లలో ఇప్పటి వరకు 33 మంది విదేశీయులు అరెస్ట్ అయ్యారు

19 మందిని డిపోర్ట్ చేశాము

# నో 'టీ', నో 'కాఫీ'... చిరు వ్యాపారుల షాకింగ్ నిర్ణయం!

**హైదరాబాద్ పెన్ పవర్:** తాజాగా బెంగళూరులో కూరగాయల వ్యాపారి శంకర్ గౌడ్ కు నాలుగేళ్లలో రూ.1.63 కోట్ల టర్నోవర్ ఆధారంగా రూ.29 లక్షలకు జీఎస్టీ నోటీసు వచ్చిన సంగతి తెలిసిందే! దీంతో ఈ విషయం ఒక్కసారిగా సంచలనంగా మారింది. ఈ దెబ్బతో యూపీఐ పేమెంట్లకు శంకర్ గౌడ స్వస్తి చెప్పారు. ఈ సమయంలో... కర్ణాటక రాష్ట్రంలోని చిరు వ్యాపారులు అంతా ఒక్కతాటిపైకి వచ్చారు. వినూత్న నిరసన చేపట్టారు. అవును... జీఎస్టీ పై దేశంలో విపరీతమైన చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బడ్డీ కొట్టులకు, కాయగూరల బండ్లకు, టీ షాపులకు జీఎస్టీ నోటీసులు వస్తున్నాయని చెబుతున్నారు! ఈ నేపథ్యంలో కర్ణాటక రాష్ట్రంలోని చిరు వ్యాపారులు వినూత్న నిరసనను చేపట్టారు. ఇందులో భాగంగా... రాష్ట్రవ్యాప్తంగా బేకరీల్లో టీ, కాఫీ, పాల విక్రయాలను నిలిపివేయాలని నిర్ణయించుకున్నారు.

వివరాల్లోకి వెళ్తే... ఈరోజు తామంతా బ్లాక్ బ్యాండ్స్ ను ధరించామని.. ఈ క్రమంలో ఏ బేకరీలోనూ పాల విక్రయాలు జరపడం లేదని.. నిరసనకు గుర్తుగా బ్లాక్ టీ మాత్రమే అమ్ముతున్నామని కార్మిక హక్కుల కార్యకర్త రవిశెట్టి అన్నారు. అయితే... ప్రస్తుతానికి మిగతా వ్యాపార కార్యకలాపాలు యథావిధిగా కొనసాగుతున్నాయని తెలిపారు.

తమ అసమ్మతి తెలియజేసేలా ట్రేడర్లు బ్లాక్ టీ, బ్లాక్ కాఫీని మాత్రమే అమ్ముతున్నరని.. జీఎస్టీ విభాగం నోటీసులను వెనక్కి తీసుకోకపోతే.. తమ ఆందోళనలను ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసనలో భాగంగా యూపీఐ చెల్లింపులను పూర్తిగా నిలిపివేసి "క్యాష్ ఓన్లీ" విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా... జులై 25న బెంగళూరులో భారీ ర్యాలీ ప్లాన్స్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

ఈ సమయంలో కర్ణాటక ప్రభుత్వం స్పందించింది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ఇరు వ్యాపారుల ప్రతినిధులతో చర్చించేందుకు సీఎం సిద్దరామయ్య వారిని ఇంటికి ఆహ్వానించినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారం చినికి చినికి గాలివాన కాకముందే ఈ విషయంపై ఓ క్లారిటీకి రావాలని రాష్ట్ర ప్రభుత్వం ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

కాగా... 2021 నుంచి 2024 ఆర్థిక సంవత్సరాల మధ్య జరిగిన యూపీఐ, డిజిటల్ పేమెంట్స్ ఆధారంగా




జీఎస్టీ విభాగం డ్రైవ్ చేపడుతోంది. ఇందులో భాగంగా... రూ.20 లక్షలు (సేవలు), రూ.40 లక్షలు (వస్తువులు) దాటిన ఆన్ లైన్ చెల్లింపులకు సంబంధించిన వ్యాపారులకు నోటీసులు జారీ చేస్తున్నారు. దీంతో... చిరు వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.